విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

## అథ్లెటిక్స్ ఆటలకి వేదికగా అదాని వరల్డ్ స్కూల్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్‌లో సీబీఎస్ఈ క్లస్టర్స్ -7 అథ్లెటిక్స్ బోయ్స్ అండర్ - 14/17/19 పోటీలను గురువారం ఉదయం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా వేదికను ప్రారంభించారు. అదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ నేటి నుంచి 29 వరకూ జరిగే ఈ అథ్లెటిక్స్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 60 పాఠశాలలకు చెందిన 800కి పైగా విద్యార్థులు వారి కోచ్ లతో హాజరౌతున్నారని తెలియజేశారు. ఇందులో భాగంగా రన్నింగ్ రేస్, జావీలింగ్ త్రో, షాట్‌పుట్, హైజంప్ లాంగజంప్‌లను నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. విద్యార్థుల యొక్క భద్రత నీ ద్రుష్టిలో పెట్టుకొని అన్ని వసతులను ఏర్పాటు చేయటం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.80 లక్షలతో అభివృద్ధి పనులకు ఎంపీ ఆదాల ప్రారంభం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31 డివిజన్లో 80 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి సచివాలయం పరిధిలో లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నెల్లూరు రూరల్ ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో రౌడీయిజంకు కాలం చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## జ్వరాలతో ప్రజలకు ఇబ్బంది..పట్టించుకోవాలి వైద్య సిబ్బంది-షేక్ ముక్తార్

**విశాలాంధ్ర - రాపూరు :** రాపూరు మండలం లో దోమల వలన పలురకాలైన జ్వరాలతో ప్రజ లు విబ్బంది పడుతున్నారని సంబంధిత అధికారులు స్పం దించి దోమల నివారణకు ప్రతి పంచాయతీ పరిధిలో దోమల మందు ఫాగింగ్ చేయాలని రా పూరు స్థానికులు, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యాక్షులు షేక్. ముక్తార్ తెలియజేసారు.ఈసందర్భంగా ముక్తార్ మాట్లాడుతూ రాపూరులో కాలువలు, వాతా వరణం సరిగా లేనందున గ్రామ పంచాయతీలో చెత్త పేరుకుని దోమలు విపరీతంగా ఇళ్లల్లో చే రుతున్నాయని, దోమ కాటు వ ల్ల ఎక్కువగా మలేరియా ఫైలేరి యా డెంగ్యూ వైరల్ ఫీవర్ ఎక్కువగా ఉన్నాయి. ప్రవేట్ ప్రభు త్వ ఆసుపత్రుల్లో ప్రజలు జ్వరం జలుబు దగ్గు తో చిన్నపిల్లలతో సైతం పరిగెత్తుతున్నారు ఏ జ్వరం అర్థం కాక డాక్టర్లు బ్ల డ్ టెస్ట్ లు చేస్తున్నారు కనీసం ఒక పేషంటు డాక్టర్ దగ్గర వెళ్లాలంటే వేలతో పని అవుతుంది. కాబట్టి గ్రామపంచాయతీ సి బ్బంది పట్టించుకుని మరియు మండల అధికారులు స్పందించి గ్రామపంచాయతీల్లో దోమల మందు ఫాగింగ్ చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ తెలియజేశారు. గ్రామ పంచాయతీ అధికారులు, మండల అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసు కోవాలని,ప్రజల అరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చెస్తున్నానని షేక్ ముక్తార్ తెలియ జేసారు.

## వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత..నాగసాయి సూరి పరవస్తు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అనుముల ఆదర్శ, డాక్టర్ కవితల కుమారుడు అనుముల తేజాన్ష్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా గురువారం పాత మున్సిపల్ ఆఫీసు లోని నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పరవస్తు పాల్గొని మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరు వృద్ధులను ఆదరించి, గౌరవించడం మన భారతదేశ సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పి.హెచ్.పి రాష్ట్ర కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్, నెల్లూరు డివిజన్ అధ్యక్షులు గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ ఆశ్రమ నిర్వాహకులు దాసరి సుందరం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా వైద్యం..జగనన్న అరోగ్య సురక్ష లక్ష్యం

**విశాలాంధ్ర -రాపూరు :** ఇంటింటా వైద్యం ఇంటి వద్దకే డాక్టర్ జగనన్న అరోగ్య సురక్షా కార్యక్ర మమురాపూరు మండలం లోని నెల్లెపల్లి సచివాలయం పరిధిలో గురువారం ఎంపీడీవో అప్పాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాపూరు వైఎస్ ఆర్ సిపి మండల అధ్యక్షులు పాపకను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జ్ లక్ష్మీ నారాయణ రెడ్డిల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లా డుతూ వైయస్ జగన్మోహన్ రె డ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి గ్రామ సచివాలయం పరిధి లో జరుగు తుందన్నారు. వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ సూర్యధర్మేంద్ర మాట్లాడుతు పేషెంట్లను ప్రత్యేకంగా స్పెషలిస్ట్ ద్వారా పరీక్షించడం జరుగుతుందన్నారు. దయాకర్ రెడ్డి,ఎంపిడిఓ అప్పాజీ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంఇఓ జిలాని బాష మండల వైఎస్ఆర్ సిపి నాయకులు గెడ్డం వేంకట రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి,నాయకులు,వైద్యాధికారి డాక్టర్ సూర్యద ర్మేంద్ర, డాక్టర్లు డాక్టర్ చంద్రారెడ్డి,డాక్టర్ నర్మదా, డాక్టర్ అంజలీ, వైద్య ఆరోగ్యసూపర్వైజర్స్, ఆరోగ్యశ్రీ సిబ్బంది, ఏఎన్ఎంలు,104 సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదతరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వసూళ్ల లక్ష్యాలను పూర్తిచేయండి : కమిషనర్ వికాస్ మర్మత్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :** నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను, కుళాయిపన్ను, డ్రైనేజ్ పన్ను కమర్షియల్ భవనాల బకాయిలు పన్నుల వసూళ్లకై సచివాలయాలకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అడ్మిన్ కార్యదర్శులను, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ విభాగం సిబ్బందితో కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పన్నులు బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన గడువులోగా వసూళ్లను పూర్తి చేయాలని, మొండి బకాయిలు ఉన్న వారి మంచినీటి కనెక్షన్లు తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయాలకు నిర్దేశించిన రెవెన్యూ లక్ష్యాలను అందుకుని కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు అడ్మిన్ కార్యదర్శులు అందరూ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారందరి చేత ఆరోగ్యశ్రీ యాప్ ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేయించాలని, ఉచిత వైద్య సేవలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేయాలని అడ్మిన్ లకు సూచించారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 104 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు కూడా పంపిణీ చేసామని కమిషనర్ తెలిపారు. 'జగనన్నకు చెబుదాం' ద్వారా అందుకున్న సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారాలు అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి సాధనతోనే సంక్షేమం : మాజీ మంత్రి ఆనం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలలో అభివృద్ధి సాధించడం ద్వారానే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించగలమని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు హాస్పిటల్ హాలులో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధిపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ గోదావరి, కృష్ణ, పెన్నా, స్వర్ణముఖి నదుల అనుసంధానం చేయడం ద్వారా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఏటా గోదావరి నుండి దాదాపు 3వేల టీఎంసీలు నీరు సముద్రం పాలవుతుందన్నారు. గోదావరి నీటిని కృష్ణా నదిలోకి రప్పించడంలో నేటి ప్రభుత్వం విఫలమైందన్నారుగత రాష్ట్ర ప్రభుత్వాలు నీటిపారుదల ప్రాజెక్టులపై పది నుండి 12 శాతం నిధులను బడ్జెట్లలో కేటాయిస్తే నేటి ప్రభుత్వం 5 శాతం కేటాయించి 3 శాతం లోపే ఖర్చు చేసి సాగునీటి పారుదల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. అన్నమయ్య, సోమశిల ప్రాజెక్టుల మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్వేష రాజకీయాలతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. జనచైతన్య వేదిక ఉమ్మడి నెల్లూరు జిల్లా సభగ్రాభివృద్ధిపై చేస్తున్న కృషిని అభినందించారు.జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ స్థానిక ప్రభుత్వాలకు కేంద్రం అందిస్తున్న నిధులను దారి మళ్ళించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఐ, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, ఐటి, సిఐడి లాంటి సంస్థల ద్వారా ప్రతిపక్ష నేతలపై దాడులు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ శాసన వ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థపై పెత్తనం చేస్తూ సమాజాన్ని అవినీతి మయం చేస్తుందన్నారు. మేధావుల మౌనం సమాజానికి చేటు అని తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా సమైక్యంగాఉద్యమించాలన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాల సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నెల్లూరు జిల్లాలో యానాదులు, ముస్లింలు అత్యంత వెనుకబడి ఉన్నారని వారి కోసం ప్రత్యేక కృషి జరగాలన్నారు. పని సంస్కృతిని పెంచాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో నేడున్న పరిస్థితులు మరో ఆరు నెలలు కొనసాగితే భవిష్యత్తులో ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ చర్చా గోష్టిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, ప్రజాసైన్స్ ఉద్యమ నేత జి.మాల్యాద్రి, జన చైతన్య వేదిక కార్యదర్శి యం.మాల కొండారెడ్డి, గాలి శ్రీనివాసులు తదితరులు ప్రసంగించారు.

## ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం..మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా దేశంలోనే రాష్ట్రం గుర్తింపు పొందాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మండలంలోని నారికేల్లపల్లి సచివాలయం పరిధిలో దమ్మాయిపాలెం పంచాయతీలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా ప్రతి పేదవాడు సైతం ఆరోగ్యంగా ఉండాలనీ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కా రాష్ట్రం ఉండాలన్న లక్ష్యంతోని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 520 క్యాంపులు ఇప్పటికే నిర్వహించారని, అందులో 2,80,000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయని తెలిపారు. అందులో 90 శాతం మందికి కంటి అద్దాల సమస్య ఉందని అద్దాలు అవసరమైన వారికి నెలరోజులు లోపలే వారికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. అలాగే 10 శాతం మందికి సర్జరీలు అవసరమని అలాంటి వారందరికీ కూడా కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదవాడి ఆరోగ్య రక్షణ దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే 170 రకాల మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్న మంత్రి తెలిపారు. సామాజిక భద్రత,, సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయమని ఆయన తెలిపారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని కిందిస్థాయిలో విజయవంతంగా నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారుల పనితీరు, వాలంటీర్ల పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు. తొలుత ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో, సూపర్వైజర్ మంజుల సహకారంతో అంగన్వాడి వర్కర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఆయన పరిశీలించారు. అలాగే గర్భవతులకు, బాలింతలకు రక్తహీనత కలిగిన పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అలాగే దమ్మాయిపాలెం సర్పంచ్ సన్నారెడ్డి హారతి, భర్త దయాకర్ రెడ్డిలు శాలువాలతో మంత్రిని సభలో పాల్గొన్న నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు మూగ కీర్తి,నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, పాముల సీనయ్య, నెల్లూరు శివప్రసాద్, మురళి కృష్ణ, సర్పంచ్ మూగ రామయ్య, ఎంపీడీవో ప్రత్యూష, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లక్ష్మణ కుమార్, వైద్యులు, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## లోపాలు లేకుండా ఓటర్ల జాబితా సవరణ :కలెక్టర్ ఎం.హరి నారాయణన్

**విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:** ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కని ,దానిని అర్హులందరికీ కల్పించ వలసిన బాధ్యత ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు.గురువారం స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో ఆత్మకూరు, ఉదయగిరి నియో జకవర్గాల బిఎల్‌వోలు, సూపర్వైజర్లు, ఏఈఆర్‌ఓలు, ఈఆర్వోలకు సమ్మరీ రివిజన్‌పై అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తలు, ఓటర్లు జాబితాలో మార్పులు చేర్పులు, క్లైంస్,అబ్జెక్షన్స్ పరిష్కారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితా ఈనెల27న ప్రచురిత మవుతున్నదని, అప్పటినుండి జనవరి 5 వరకు రెండు నెలల పాటు క్లైమ్స్,అబ్జెక్షన్స్ వస్తాయి కనుక వాటిని పరిష్కరించి అర్హులకు ఓటర్లు జాబితాలో స్థానం కల్పించాలన్నారు. అనర్హులకు చోటు లేకుండా తప్పులు లేని మంచి ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. జనాభా కనుగుణంగా ఓటర్లు, స్త్రీ పురుష ఓటర్ల నిష్పత్తి, 18,19 సంవత్సరాలు యువత శాతం సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల విధులు కేటాయింపబడిన ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంటారని, అది రాజ్యాంగం కల్పించిన హెూదా అని ,దానిని భారంగా భావించవద్దని బిఎల్‌ఓలకు హితవు పలికారు. ముసాయిదా జాబితా రేపు ప్రచురితం అవుతున్నదని ,అప్పటి నుండి రెండు నెలలు వరకు దరఖాస్తులు వస్తూనే ఉంటాయి కనుక ఏ రోజు వచ్చిన ఫారమ్స్‌ను ఆ రోజే పరిష్కరిస్తే ఇబ్బందులు ఉండవన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 4,5 తేదీలు, డిసెంబర్ 2,3 తేదీలు ఓటర్ల ను చేర్చడానికి ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని తెలిపారు. ఆ రోజులలో బిఎల్ వో లు, బిఎల్ఏ లు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.లవన్న, ఉదయగిరి ,ఆత్మకూరు ఈఆర్వోలు ప్రేమ్ కుమార్, మధులత ,తాసిల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ వీడియోలతో పథకం ప్రకారం దొంగతనం

### - అడ్డు వచ్చిన వృద్ధ మహిళ దారుణ హత్య.. కేసును ఛేదించిన రెండవ పట్టణ పోలీసులు

**విశాలాంధ్ర - కావలి :** ఈజీగా డబ్బులు సంపాదించాలనుకొని యూట్యూబ్ వీడియోలు చూసి దొంగతనానికి పాల్పడి, అడ్డు వచ్చిన వృద్ధ మహిళను దారుణంగా కొట్టి చంపిన యువకుడిని కావలి రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సుమారు రూ.1.64 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో డిఎస్పీ వెంకట రమణ వివరాలను వెల్లడించారు. దగదర్తి మండలం లయన్స్ నగర్ కు చెందిన తిరుపతి వరప్రసాద్ ఈనెల 22వ తేదీన కావలి పట్టణంలోని జనతా పేటలో మంచాల రమణమ్మ ను హత్య చేసి, చోరీ చేసి పరారయ్యాడని తెలిపారు. ఈ సమయంలో కుమార్తె భారతి, అల్లుడు మాల్యాద్రి వాకింగ్ కు వెళ్లారని, ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దొంగ ఇంట్లోకి ప్రవేశించి హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న బీరువా తాళాలు తీసుకుని 5 సవర్ల బంగారం అపహరించుకు వెళుతున్నప్పుడు, వృద్ధురాలు గమనించిందని, వచ్చిన దొంగ పక్కింటి వ్యక్తి అని తెలుసుకుందన్నారు. వృద్ధురాలు ఎక్కడ బయట చెబుతుందో అని వెంట తెచ్చుకున్న సుత్తితో కొట్టి వృద్ధ మహిళను వరప్రసాద్ హత్య చేశాడని తెలిపారు. వర ప్రసాద్ కు మాల్యాద్రి కుటుంబంతో సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఇల్లు మారేటప్పుడు ఆ వస్తువులు ప్యాకింగ్ పనులకు వెళ్తూ ఉంటూ మాల్యాద్రితో పరిచయం పెంచుకొని వారి ఇంట్లో చిన్నచిన్న పనులు చేస్తూ ఉండేవాడని, ఇంటిని అంతా గమనించి తన అవసరం కోసం అడ్డదారులలో డబ్బు సంపా దించాలని ఈ తరహా దొంగతనానికి పాల్పడినట్టు తెలిపారు. ఈ కేసును చేదించిన కావలి రెండో పట్టణ సీఐ సుధాకర్, ఎస్ఐ, సిబ్బందిని డీఎస్పీ వెంకటరమణ అభినందించారు.

## కార్గో వ్యాపారాభివృద్ధికి సిబ్బంది కృషి చెయ్యాలి

**విశాలాంధ్ర - కావలి :** ఏపియస్ ఆర్టీసీ పార్శిల్ రవాణా విభాగం, కార్గో అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం డోర్ డెలివరీ మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ 2017 లో కార్గో విభాగాన్ని ప్రారంభించగా అతి వేగంగా అభివృద్ధి చెందుతూ, 2022-23 సంవత్సరానికి 160.20 కోట్ల ఆదాయాన్ని సాధించిందని పేర్కొన్నారు. 2021 సంవత్సరంలో డోర్ డెలివరీ సదుపాయాన్ని కార్గోలో కల్పించబడిందని, ఈ విషయాన్ని వినియోగదారుల వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు. వచ్చే నెల 25వ తేదీ వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలను నిర్వహిస్తామని వివరించారు. అతి తక్కువ ధరలతో, అతి తక్కువ సమయంలో ఇంటి వద్దకే 50 కిలోల లోపు బరువున్న పార్శిళ్లను అందజేస్తామని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్ ) కేవీఆర్ బాబు, కార్గో ఇంచార్జి దాకారపు రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన

### యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పోలీస్ గ్రౌండ్స్‌లో దాదాపు 1000 మంది స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పోలీసులకి ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమేనని యస్పీ త్రిబుల్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులతో సరదాగా ముచ్చటించి పరికరాల పని తీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై స్వయంగా అవగాహన కల్పించారు. పోలీసుశాఖ ఉపయోగించే బాంబ్ డిస్పోజల్ టీం పరికరాలు, డ్రోన్లు, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, దిశ, సీపీఆర్ చేసే విధానం, కమ్యూనికేషన్ ఎక్యుపిమెంట్ వాడే విధానం విపత్తుల సమయాలలో పోలీసు చేసే తీరుని విపులంగా వివరించారు.ఈ కార్యక్రమాలు పిల్లలకి ఎంతగానో ఉపయోగపడి, భవిష్యత్తులో వారు కూడా ఎంతో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడి, ప్రజాసేవలో ముందుండి నడవడానికి ఉపయోగపడతాయని ఎస్పీ అన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ జామర్, దిశా యాప్, దిశా వాహనాల గురించి పనిచేయు విధానం గురించి విద్యార్థులకు, ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

**విశాలాంధ్ర -మనుబోలు :** మనుబోలు మండలం మడమ నూరులో గురువారం నిర్వహిం చిన జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ సీఎం జగన్ పేదల ఆరోగ్య దృష్ట్యా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశారని తెలిపారు. పేదలందరూ ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. 2024 ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని సర్వేపల్లి ఎమ్మెల్యేగా కాకాని గోవర్ధన్ రెడ్డిని ప్రజలు గెలిపించుకోవాలని అన్నారు.మనుబోలు మండల ఇంచార్జ్ ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్షకు మడమనూరులో విశేష స్పందన లభించిందని అన్నా రు.స్థానిక వైకాపా నాయకులు మారం రెడ్డి ప్రదీప్ రెడ్డి, రామ చంద్రయ్య సుల్తాన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోనీ, వీఆర్వో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు లైసెన్స్‌లు జారీ చెయ్యాలి

**విశాలాంధ్ర-నెల్లూరు టౌన్:**నెల్లూరు జిల్లాలో జర్నలిస్టులకు డ్రైవింగ్ లైసెన్స్‌ల సమస్య తీవ్రంగా ఉండడంతో గురువారం ఏపీ ఎంఎఫ్ కన్వీనర్ ఐ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆర్టీవో చందనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సులు జారీ చేయడంలో ఉదారంగ వ్యవహరించి జర్నలిస్టులకు త్వరగా జారీ చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా జర్నలిస్టుల కోసం లైసెన్స్ మేళా నిర్వహించి త్వరగా లైసెన్స్ జారీ చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా లైసెన్సులు లేని జర్నలిస్టులు ఈ మేళాను ఉపయోగించుకుని లైసెన్సును పొందాలన్నారు.. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు ఎం శ్రీహరి,నరసింహులు, మహమ్మద్, హుస్సేన్, గంగాధర్ తదితరులుపాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

**విశాలాంధ్ర-ఉలవపాడు:**మండలంలోని బద్దిపూడి గ్రామంలో గురువారం కీ.శే, కూనం వెంకట సుబ్బారెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని సతీమణి కె.వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూనం ఈశ్వరమ్మ, కుమారులు కూనం రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ కూనం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిం చారు. ఒంగోలు వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో డాక్టర్లు సీతారామయ్య, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యేశ్వరి, సుధా కర్, రామారావు స్పెషల్ డాక్టర్ల సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# మరలా వైసీపీకి ఓటేస్తే వలసలు తప్పవు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేనుకార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగే శ్వరరావు పాల్గొన్నారు. కందుకూరులోని 18 వ వార్డు, సంకల్ప హాస్పిటల్ వెనుక, బూడిద పాలెం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయ కులు...చంద్రబాబు అక్రమ అరెస్టు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు, జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్త పాలన, రాష్ట్రంలో వైసిపి నేతల దోపిడీ, ధరలు, చార్జీల పెరుగుదల, తదితర అంశాలను స్థానికులకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని, కందుకూరులో పార్టీ విజయానికి అండగా నిలవాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు నగర జయకృష్ణ, నాయకులు ఈదర రవణమ్మ, సయ్యద్ జియావుద్దీన్, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరరావు, గనిపినేని మల్లికార్జున, షేక్ రాహుల్, చంటి, ఫాజల్, కాలేషా, నాగరాజ్ సింగ్, మోసిన్, దివి శ్రీనివాసరావు(బుజ్జి), దివి వెంకటేశ్వర్లు, అమర రామలింగయ్య, బొట్ల రమణయ్య, నల్లూరి సింగయ్య, ఉన్నం కృష్ణమోహన్, ఆత్తోటి మాల్యాద్రి, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, కలవకూరి మాధవరావు కల్లూరి శ్రీనాథ్, దివి కొండయ్య, జంపాల శ్రీకాంత్, బెల్లం వెంకటేశ్వర్లు, అత్తోటి మాధవరావు నాయకులు చదలవాడ కొండయ్య, వడ్డెళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, షేక్ గౌస్ బాషా, ముప్పవరపు వేణు, మచ్చా మనోహర్, గుమ్మా శివ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహసముదాయాల రుణమంజూరు వేగవంతం.. కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కేటాయించబడిన ఎ.పి.టిడ్కో (జిం3) గృహాల రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురము, అల్లీపురము,అక్కచెరువు పాడు, కల్లూరుపల్లి ప్రాంతాల్లోని 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు,గృహాలకు సంభందించి రుణాల మంజూరు పురోగతిని హౌసింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేషన్ లోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో గురువారం కమిషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహాలు తీసుకునేందుకు అయిష్టత చూపిన లబ్ధిదారుల స్థానములో క్రొత్త వారిని ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మరియు నోటీస్ లు జారీ చేసిన పిదప స్పందించని లబ్ధిదారులను అనర్హులుగా పరిగణించి, అర్హులైన టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్, డ్రైను కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటిలోపల వైరింగ్ లు, ట్రాన్స్ఫార్మర్స్, మురుగు నీటి శుద్ధి కేంద్రానికి డ్రైను నీటి పైపులైన్ అనుసంధానం తదితర మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా పి. డీ, హౌసింగ్ డి.ఈ.ఈ.లు, డి సి. ఎమ్,ఎల్. సీ .ఎం, సి ఓ,లు నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగము అధికారులు పాల్గొన్నారు.

## జగన్ ఇచ్చిన ఇంటి స్థలాలు..పైన పటారం లోన లొటారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు సిపిఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను అలాగే జి ప్లస్ త్రీ ఇల్లు పరిశీలన చేయడం జరిగింది ఈ ఇల్లు స్థలాలు అసంపూర్తిగా ఉన్నాయి. నివాసం ఉంటానికి సాధ్యం కాకుండా ఉన్నాయని తెలిపారు. సిపిఎం పట్టణ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు ఇంటి నిర్మాణానికి సరిపోవన్నారు. ఇవాళ ఒక గది నిర్మాణం చేయాలంటే సుమారు లక్షల 40 వేల రూపాయలు అవుతుందని ఎంత తక్కువలో నిర్మాణం చేయాలన్న ఆరు గదులలో ఆరు లక్షలు ఇస్తే తప్ప ఇంటి నిర్మాణం కాదని తెలిపారు. అందుకే ప్రభుత్వం వారు ఇళ్ల స్థలాల ఇచ్చిన వారికి అక్కడ మంచినీళ్ల కరెంటు నివాసం ఉంటానికి వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు చాలవు బయట వడ్డీలకు అప్పులకు తెచ్చి ఇల్లు కట్టుకుంటే ఇల్లు పూర్తయిన తర్వాత అప్పుల వాళ్ళకి వడ్డీల వాళ్లకి అదే ఇల్లు అమ్మేయటం జరుగుతుందన్నారు. జి ప్లస్ త్రీ ఇల్లు లబ్ధిదారులకి మున్సిపాలిటీ వాళ్లు అగ్రిమెంట్లు చేసే సందర్భంలో 24 నెలల లోపు ఇల్లు పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేస్తామని రాసి ఇచ్చారు. ఎప్పటికీ సుమారు 36 నెలలు అవుతున్న లబ్ధిదారులకు మాత్రం జి ప్లస్ త్రీ ఇల్లు హ్యాండ్ చేయలేదని ప్రభుత్వ నిబంధనలను ప్రభుత్వ అధికారులే అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే జి ప్లస్ త్రీ ఇళ్లను వారికి ఇవ్వాలని కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారన్నారు. వారు నివాసం ఉన్నచోటనే వారికి పట్టాలు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఎస్ ఏ గౌస్ ఎస్కే మల్లికా ఎం పద్మ డి ఎం రాయుడు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలి- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో జనాభా నిష్పత్తి కి తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదుచేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులకు కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. ఎన్నికల అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా రూపొందించడంలో బి.ఎల్.ఓ లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం పరిధిలో బౌండరీస్ ను కచ్చితంగా నిర్ణయించుకొని , జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓటర్ల నమోదు, వివిధ క్లయిములను పారదర్శకం గా దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యాలయానికి పంపించే తొలగింపు ఫారం 7 ను సరియైన రిమార్కు తో పాటు తప్పనిసరిగా సాక్షి సంతకాన్ని కూడా సేకరించాలి అని సూచించారు. మాన్యువల్ గా సమర్పించే క్లయిములకు తగిన రసీదులను తప్పనిసరిగా క్లైయిమ్ దారుడు/దారిణి లకు అందించాలన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు రాజకీయ పార్టీల బిఎల్ఏ లను సమన్వయం చేసుకుని జాబితాలో ఎలాంటి తప్పిదాలులేకుండా సరిచూసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు నిర్మలానంద బాబా, దేవీ కుమారి, దశయ్య,ధనుంజయులు,ఈడిటి మాధవి, చక్రపాణి, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవం పాత మూఢాచారం

### - జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - కావలి : దేవరగట్టు బన్ని ఉత్సవం పాత మూఢాచారమని జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రింగు కర్రలతో, దివిటీలతో జరిగిన కొట్లాటతో రక్తసిక్తమై ముగ్గురు మరణించగా, వందమంది రక్తగాయాలపాలైనారన్నారు. కర్నూలు జిల్లాలో ఉత్సవ విగ్రహాలను దక్కించుకునేందుకు దురాచారంగా జరుగుతూ వస్తున్న ఈ ఉత్సవం వెయ్యి మంది పోలీసులున్నా ఆగలేదన్నారు. ఈ మూఢాచారాన్ని నిషేధించాలని జనవిజ్ఞాన వేదిక తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వరికుంటపాడు : ఈనెల 30వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో జరుగు సామాజిక సాధికార బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, వరికుంటపాడు మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు. ఈ బస్సు యాత్ర విజయవంతానికి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి ఉదయగిరిలో సమావేశ స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ఈ బస్సు యాత్ర వేలాది మంది వైసిపి కార్యకర్తలు అభిమానులతో జయప్రదం చేయబోతున్నామని తెలిపారు. కోఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష, జిల్లా కార్యవర్గ సభ్యులు మాగంటి శ్రీనివాసులు (సిద్దయ్య) పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అంబటి రాజేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో 60 ఆలయాలు..మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు:సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో 60 దేవాలయాలను మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గురువారం మండలంలోని ఈపూరు పంచాయతీ పరిధిలో 63 లక్షల 53 వేల రూపాయలతో వేసిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు. ఆయన అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అక్కడే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు, రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి, అలాగే శ్రీ లక్ష్మి గణపతి ఆలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోరువుల పాలెం సచివాలయం పరిధిలో మూడు కోట్ల 23 లక్షల 42 వేల రూపాయలతో నాడు నేడు, సాగునీటి పనులు, తాగునీటి పనులు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం వంటివి చేయడం గతంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నికైన శాసనసభ్యులు అభివృద్ధి కోసం ఎంత మేర నిధులు తెచ్చారు, తాను ఎంత మీరు తెచ్చాను ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. టీటీడీ నిధులతో మంజూరు చేసిన 60 ఆలయాల్లో కొన్నింటిని ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, కొన్ని నిర్మాణదశలో ఉన్నాయని ఆయన గుర్తు మండలంలో 19 కుటుంబాలకు ఇంటి ఎలివేషన్ స్థలాలు ఇచ్చామన్నారు. ఈపూరు బిట్ వన్లో 85 ఎకరాలు, నారికేళ్లపల్లిలో 126, ఎకరాలు ముత్తుకూరులో 378 మంది రైతులకు చెందిన 290 ఎకరాలు అసైన్మెంట్ భూములను మార్చడం ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, నాయకులు అనంత రాజువేణుగోపాల్ రావు,వీర రాఘవయ్య, నత్రంబాక నాగేశ్వరరావు, మురళి కృష్ణ , నెల్లూరు శివప్రసాద్, దువ్వూరు కోదండ రాం రెడ్డి, బ్రహ్మ నందం,సర్పంచులు సునందమ్మ, ఆలపాక సీనయ్య, అన్నా బత్తిన కృష్ణ వేణి, దువ్వూరు హారిక, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## దుకాణాల ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోండి.. కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :షాపులు, దుకాణాల ఆరుబయట వ్యర్థాలు చేరకుండా, ఆవరణాల్లోని రోడ్లపై మురికి నీరు నిల్వవుండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా పొగతోట, రామలింగాపురం అండర్ బ్రిడ్జి, కూరగాయల మార్కెట్టు, లీలా మహల్ రోడ్డు, అలంకార్ సెంటర్, రామయ్య బడి తదితర ప్రాంతాలను గురువారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి, దుకాణాల ముందు ఆవరణాలను శుభ్రంగా ఉంచేందుకు పెద్ద మొత్తంలో నీటిని వృధా చేస్తున్నారని, మాప్ పద్ధతిలో శుభ్రం చేసుకోవడం ద్వారా రోడ్లపై నీరు నిల్వ ఉండదని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. డ్రైను కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కారించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని సూచించారు. వీధుల్లో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించి పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమల వ్యాప్తి లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్ లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ఆవశ్యకతను తెలియజేయాలి

### - ప్రాంతీయ రవాణా శాఖ భవన ప్రారంభోత్సవంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర - కావలి : చిన్న వయసు నుండే రహదారి భద్రత ఆవశ్యకతను తెలియజేయాల్సిన అవసరముందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కావలి రూరల్ మండలం రుద్రకోట లో ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణం లో నిర్మించిన ప్రాంతీయ రవాణా శాఖ నూతన భవనాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో కలసి మంత్రి కాకాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కూడా పెద్ద ఎత్తున చేపట్టి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరమైన రవాణా సేవలన్నింటిని ఒకే చోట నుండి అందించే కార్యక్రమంలో భాగంగా కావలిలో ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణం లో ప్రాంతీయ రవాణా శాఖ నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. చిన్న వయసు నుండే రహదారి భద్రత గురించి స్పష్టమైన అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. నూతనంగా నిర్మించిన కావలి రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయం ను అన్ని రకాల రవాణా సేవలతో మోడల్ కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ద్వారా అర్హులైన అందరికీ వాహనమిత్ర పథకం అమలు చేస్తుందన్నారు. వివిధ విభాగాల ద్వారా అన్ని వర్గాల వారికి ఆర్థికంగా చేయూత అందించాలనే తపన పడే ప్రభుత్వం తమదన్నారు. జిల్లాలో రవాణా శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి కితాబునిచ్చారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలోని రెండు మండలాలు నెల్లూరు ఆర్ టి ఓ పరిధిలో ఉన్నాయని, వాటిని కావలి పరిధిలో చేరిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో డిటిసి శ్రీచందన, ఆర్టిఓ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరబిందో ఫార్మా ఫౌండేషన్ సౌజన్యంతో

## శ్రీకొలను ఉన్నత పాఠశాలకు రెండు లక్షల పైగా క్రీడా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్పేట మండలం శ్రీ కొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు 2 లక్షల రూపాయలు కు పైగా విలువైన క్రీడా పరికరాలు అందజేసీ వారి సేవా ని రతని చాటుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, ఏఎస్ పేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బి పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. . పాఠశాల ఏర్పడినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వాహకులు లక్షలాది రూపాయలు విలువైన క్రీడా సామాగ్రిని అందించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. వందలాదిమంది విద్యార్థుల సమక్షంలో క్రీడా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగాఅరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిదులు మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడుతో కోట్లాది రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. తమ ఫౌండేషన్ తరపున క్రీడా సామాగ్రి కావాలని కోరిన వెంటనే విద్యార్థుల భవిష్యత్తు కోసం అందించడం జరిగింద న్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని కోరారు. పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఫౌండేషన్ తరపున పాల్గొన్న సంహిత రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన ఊరిలో చదివిన పాఠశాలకు, విద్యార్థుల కోసం క్రీడా పరికరాలు అవసరమని ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు .దాంతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తాను తీసుకెళ్లి సుమారు రెండు లక్షలకు పైగా విలువైన క్రీడా సామాగ్రిని మంజూరు చేయించి అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు, విద్యతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని కోరారు. అదేవిధంగా 10వ తరగతిలో జిల్లా , రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానం పొందిన వారి కి లక్ష రూపాయలు బహుమతి ఇస్తామన్నారు. ఎంపిపి బి పద్మజ రెడ్డి మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి సహకారంతో అందజేసిన క్రీడా వస్తువులను విద్యార్థులు ఉపయోగించుకొని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అడిగిన వెంటనే క్రీడా సామాగ్రిని అందజేసిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు ఎంపీపీ కే తా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వరుసగా తొమ్మిది సంవత్సరాలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఉన్నత పాఠశాల జిల్లాకే తలమానికం అన్నారు. అలాంటి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ క్రీడా సామాగ్రి నందించడం ఇంకా సంతోషకరమన్నారు. రామాయపట్నం పోర్ట్ ఇన్చార్జి బోయళ్ళ చెంచు రెడ్డి మాట్లాడుతూ లక్షలాది రూపాయల విలువైన ఆట వస్తువులు పాఠశాలకు అందించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు ఆటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలన్నారు. ఎంపీడీవో ఎం భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం లక్షలాది రూపాయల ఆట వస్తువులు ఇవ్వడం సంతోషం అన్నారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు క్రీడలు అత్యవసరమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హెచ్ఎం నిరంజన్ మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు వరుసగా గత తొమ్మిది సంవత్సరాలుగా పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మంచి పేరు తీసుకువచ్చారన్నారు,. దాతల సహకారంతో అందించిన క్రీడా వస్తువులతో తమ విద్యార్థులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా నిలిచేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల పిఈటి థామస్ పీటర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు ,ఆరు పాఠశాలల్లో మాత్రమే హాకీ ఆడే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం శ్రీకొలను ఉన్నత పాఠశాలలో విద్యార్థులను హాకీలో రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా తీర్చిదిద్దుతానని తెలిపారు,. శ్రీ కొలను పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది పాఠశాలకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి ,దాత తరపున సంహితా రెడ్డి, ఎంపీటీసీ జయమ్మ, పాఠశాల చైర్మన్ మాధవరెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగిరెడ్డి చెంచు రెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, రమణయ్య ,మధు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం, ఆ కమిటీ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు మందిరం నందు ఈనెల 28వ తేదీ ఉదయం 10 .30 గంటలకు జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి. చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు . కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలపై అధికారులతో ఎంపీ సమీక్ష చేస్తారని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని సీఈఓ తెలిపారు.

## నేడుకొడవలూరులో జగనన్నకు చెబుదాం. కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాంకార్య క్రమాన్ని శుక్రవారం కొడవలూరులో నిర్వ హిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొడవలూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కొడవలూరు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలనుఅందజేయాలని ఆయన కోరారు. కొడవలూరు మండలం లోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఐఏబి సమావేశం తర్వాతే నార్లు పోయండి

విడవలూరు-విశాలాంధ్ర :జిల్లా వ్యవసాయ సాగునీటి సలహా మండలి సమావేశం జరిగిన తర్వాతే పొలాలలో నార్లు పోసుకోవాలని ఇప్పుడే తొందర పడొద్దని వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని చౌకిచర్ల వావిళ్ళ దంపూరు గాదెల దిన్నెలలో ఆత్మ సౌజన్యంతో జిల్లా వనరుల కేంద్రాధికారులు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు శాస్త్రవేత్తలు రైతు భరోసా కేంద్రాలలో రైతు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు సి.మారుతీ దేవి విత్తన శుద్ధి. నారుముడి యాజమాన్యం చిరుధాన్యాల వినియోగం విలువ.అదారితోత్పత్తులపై రైతులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎస్ లోకేష్ బాబు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారిని శైలజ కుమారి, జి మధురిమ, మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణయ్య, విఏఏలు చెంచు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతు భరోసా కేంద్రాల నుండి విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని రబీ 2023-24 సీజన్లో శనగ పంట వేయు రైతులు ఈనెల 27 నుంచి రైతు భరోసా కేంద్రాలలో సంబధిత గ్రామ వ్యవసాయ అధికారి దగ్గర విత్తనాలు పంపిణీ చేస్తారని మండల వ్యవసాయాధికారి వి.రాము తెలియజేశారు. రైతులు మీ ఆధార్ కార్డు, పాస్ పుస్తకం, మొబైల్ ఫోన్ నంబర్ తీసుకొని వెళ్ళి నమోదు చేసుకోవాలన్నారు. మండలానికి తెల్ల శనగలు కే ఏ కే 2 మొత్తం 2965 క్వింటాళ్లు మంజూరు కాగా, పూర్తి రేటు క్వింటాలు రూ 14050.00 కానీ 40% శాతం రాయితీ పోను రైతు కట్టవలసినది రూ 8430.00 అన్నారు. అలాగే జే జి11( ఎర్ర శనగలు) 11 క్వింటాళ్ల మంజూరు కాగా,పూర్తి రేటు క్వింటాల్ రూ 8100.00 కాని 40 శాతం రాయితీ తో రైతు కట్టవలసినది రూ 4860.00 అని, అలాగే ఎకరాకు 40కేజి ల చొప్పున ఒక్కొక్క రైతుకి పొలాన్ని బట్టి 5 ఎకరాలకు బయోమెట్రిక్ విధానంలో పంపిణీ చేయడం జరుగుతుందని కందుకూరు మండల వ్యవసాయాధికారి వి.రాము తెలియజేశారు.

## పాదర్తిని ఘనంగా సన్మానించిన ఆర్య సంఘం

విశాలాంధ్ర - కావలి : ఇటీవల హైదరాబాద్ త్యాగరాజ ఆడిటోరియం లో "హెూప్ దియోలాజికల్ యూనివర్సిటీ ఆఫ్ యూఎస్ఏ" వారు కావలి పట్టణానికి చెందిన పాదర్తి నాగరాజుకు "డాక్టరేట్" అవార్డ్ అందించడంతో నెల్లూరు జిల్లా కావలిలో బుధవారం రాత్రి ఏవీఎస్ కళ్యాణ మండపం నందు కావలి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అమర వేదగిరి గుప్తా, చీదెల కిషోర్ గుప్తా, తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అయిన పాదర్తి నాగరాజు ను ఘనంగా శాలువాలుతో సత్కరించి బోకే అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు కు డాక్టరేట్ రావడం ఆర్యవైశ్యులు గర్వించదగిన విషయమని కొనియాడారు. నాగరాజు ఇంకెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తిగా, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మామిడి రామకృష్ణ, నల్లూరి రమేష్, మోద్రన్ స్టోర్స్ మద్దుల నరసింహరావు, అవార్డ్ గ్రహీత నాగరాజు కుటుంబ సభ్యులు, గుర్రం వెంకటేశ్వర్లు (జీవి), జలదంకి రమణయ్య, వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ అనుమల శెట్టి శివ, గాదంశెట్టి వేణుగోపాల్, సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీనివాసులు, ఏల్చూరి రవి, పెట్లుగాని రమేష్, విఎంఎస్ఆర్ మాలి, ఓరుగంటి రామకృష్ణ బ్రదర్స్, బోగ్గవరపు సత్యా, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ఇంటూరు శ్రీహరి, లాయర్ పువ్వాడి ప్రసాద్, క్లాత్ మార్కెట్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా "జగనన్న ఆరోగ్య సురక్ష" : కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక చంద్రమౌళి నగర్, కోటమిట్ట ప్రాంతాల్లోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికీ చేరువయ్యేలా సచివాలయం హెల్త్ సెక్రెటరీలు కృషి చెయ్యాలి అని కమిషనర్ సూచించారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని కమిషనర్ వివరించారు. "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమ అమలును అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని, సదరు అవకాశాన్ని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సదుపాయాలు పొందాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, %ఖ.ఖీ.ఔ.ూ% జిజియా బాయి, మెడికల్ అధికారులు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, హెల్త్ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.